
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల జిల్లా వార్తలు
3★★
సోమవారం 12 ఆగస్టు 2024



కార్యాలయంలోనే నీటి కట కటా...?



బల్దియా కార్యాలయంలో ట్యాంక్ ద్వారా నీటిని పైకిపంపుతున్న దృశ్యం

జగిత్యాల అర్బన్, ఆగస్టు 11: పట్టణ ప్రజలకు తాగునీరు అందించే పుర పాలక సంఘ కార్యాలయానికే నీటి కష్టాలు తప్పడం లేదు. కార్యాలయంలో వివిధ అవసరాలకు వినియోగించే నీటిని పట్టణ ప్రజలకు తాగు నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌ను ప్రత్యేకంగా కేటాయించి, దానికి మోటర్ బిగించి కార్యాలయంపై గల పంపులో నీటిని నింపుతున్నారు. సుమారు ఏడాది కాలంగా పరిస్థితి ఇలాగే ఉండడంపై పట్టణ ప్రజల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణ ప్రజలకు తాగు నీరందించే కార్యాలయంలోనే దుస్థితి ఇలా ఉంటే పట్టణంలో తాగు నీటి సరఫరా దుస్థితి ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు. ఇదే విషయమై కమిషనర్ సమ్మయ్యను వివరణ కోరగా తాను కొత్తగా విధుల్లో చేరానని, ఈ విషయమై సిబ్బందిని అడిగితే బోర్ లేని కారణంగా ఇలా నీటిని పంపింగ్ చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారని తెలిపారు.

'కాటు'తో బెంబేలు



- కుక్కల బెడద...నిత్యం వ్యథ
- పాములతోనూ ప్రమాదమే ..
- జిల్లాలో వందల సంఖ్యలో బాధితులు
- యానిమల్ బర్త్ కంట్రోల్ (ఎబీసీ) సెంటర్లు నామమాత్రంగానే..
- లబోదిబోమంటున్న బాధితులు

జగిత్యాల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): నిత్యం జిల్లాలో ఎక్కడో ఒక చోట ప్రజలు పలు జంతువులు, విష పురుగులు, సర్పాల కాటుకు గురవుతు న్నారు. కుక్కలు, కోతులు వీధుల్లో సంచరిస్తూ పిల్లలు, వృద్ధులు, మహి ళ లపై దాడులు చేస్తున్నాయి. కోతులు ఇళ్లలోకి ప్రవేశించి గోల చేస్తున్నా యి. ఫలితంగా పలు ప్రాంతాల్లో ప్రజలు బయటకు వెళ్లాలంటే జంకు తున్నారు. దీనికి తోడు పాముల బెడద సైతం ఎక్కువైంది. ఇళ్లు, పొలాలు, వసతి గృహాలు ఇలా అక్కడ ఇక్కడ అని కాకుండా పాము కాటుకు పలు వురు గురవుతున్నారు. వీటితో పాటు ఎలుకలు, పిల్లులు, తేలు, తేనెటీగల కాటుల వల్ల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రధానంగా కుక్కలు, కోతుల బె డదను పలు సందర్భాల్లో బాధితులు అధికారుల దృష్టికి తీసుకవెళ్తున్నప్ప టికీ సమస్య శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు ప్రతీ వారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్య క్రమాల్లో సైతం ఈ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నా నియంత్రణ చర్య లు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది.

● జిల్లాలో కుక్కలు, కోతులు, పాము కాటు పరిస్థితి ...

జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గత యేడాది కాలంలో పలువురు కుక్కలు, కోతులు, పాముల కాటుకు గురవుతున్నట్లు అధికార వర్గాల లె క్కలు వెల్లడిస్తున్నాయి. గత యేడాది ఏప్రిల్ నుంచి ప్రస్తుత యేడాది మా ర్చి వరకు జిల్లాలో 9,175 మంది కుక్క కాటుకు గురయ్యారు. ఇందులో ప్రధానంగా మెట్‌పల్లి ఆసుపత్రిలో 1,598 మంది, కోరుట్లలో 1,065 మంది, రాయికల్‌లో 735 మంది, ధర్మపురిలో 820 మంది, మల్లాపూర్‌లో 593 మంది, కొడిమ్యాలలో 550 మంది, మల్యాలలో 561 మంది కుక్క కాటు చి కిత్స తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 98 మంది పాము కాటుకు గురైన ట్లు వైద్య శాఖ రికార్డులు వెల్లడిస్తున్నాయి. ప్రధానంగా మెట్‌పల్లిలో 51 మంది, రాయికల్‌లో 19 మంది, కోరుట్లలో 22 మంది పాముకాటుకు గురై నట్లుగా నమోదైంది. ప్రస్తుత సంవత్సరం జూన్‌లో జిల్లా వ్యాప్తంగా 1,004 మంది కుక్క కాటుకు, 35 మంది పిల్లి కాటుకు, 233 మంది కోతి కాటుకు, 16 మంది తేలు కాటుకు గురయ్యారు. జూలైలో 376 మంది కుక్క కాటు కు, 14 మంది పిల్లి కాటుకు, 194 మంది కోతుల కాటుకు, 14 మంది ఇత ర విష ప్రాణుల కాటుకు గురైనట్లు లెక్కలు వెల్లడిస్తున్నాయి.

● వానాకాలంలో పాముల బెడద...

గ్రామాలు, అటవీ ప్రాంతాల్లో వర్షాకాలం ప్రారంభంలో పాముల బెడద సహజంగానే పెరుగుతుంది. మిగితా సీజన్లతో పోలిస్తే జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో ఇవి ఎక్కువగా కనిపిస్తుంటాయి. ప్రధానంగా పాములు వ్య వసాయ పొలాల్లో, అటవీ ప్రాంతాల్లో, చెరువులు, గుట్టలు, చిత్తడి ఉన్న ప్రాంతాల్లో తిరుగుతుంటాయి కాబట్టి, రైతులు, గ్రామీణ ప్రాంత వాసులు ఎక్కువగా పాము కాటుకు గురయ్యే సందర్భాలుంటాయి. పొలాల్లో పాము కాటుకు గురయ్యే రైతులు, రైతు కూలీలు పలు సందర్భాల్లో ప్రాణాలు కోల్పోతుంటారు. పాము కాటుకు గురైనప్పుడు సకాలంలో వైద్యం అందక పోవడంతో పలు ఇబ్బందులు తలెత్తుతుంటాయి. కొందరు సరైన వైద్యం తీసుకొని బతికి బట్టకట్టగా, మరికొందరు విష ప్రభావం వల్ల మృత్యువాత పడుతుంటారు.

● కోతుల బెడద ఎక్కువే...

జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కోతుల బెడద రోజురోజుకు ఎక్కువవుతోంది. వీధులతో పాటు ఇళ్లలోకి సైతం కోతులు ప్రవేశించి గోల చేస్తు న్నాయి. కోతులు ఇళ్లలోకి వస్తుండడంతో ప్రజలు బెంబేలెత్తు తున్నారు. ఇంటి దాబాలపై, ప్రహరీ గోడలపై కోతులు గుంపులు గుంపులుగా కూ ర్చొని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఆయా గ్రామాల వాసులు సొంత ఖర్చులతో కోతులను పట్టించి అటవీ ప్రాంతాల్లో విడిచి పెడుతున్నారంటే సమస్య ఏమేరకు ఉందో అర్థమవుతోంది. వసతి గృహా లు, పాఠశాలల్లో ఉండే విద్యార్థులపై సైతం కోతులు దాడులు చేస్తున్నా యి. రహదారిపై రాకపోకలు సాగించే వాహన చోదకులు, పాదాచారులు సైతం కోతుల దాడులకు గురై గాయాలపాలైన సందర్భాలున్నాయి.

● కరువైన కుక్కల నియంత్రణ చర్యలు..

జిల్లాలో కుక్కల బెడద ఎక్కువవుతోంది. కుక్కల నియంత్రణకు అవస రమైన చర్యలను అధికారులు నామమాత్రంగానే తీసుకుంటున్నారు. ఫలి తంగా పలు ప్రాంతాల్లో ప్రతీ నిత్యం పలువురు కుక్క కాటుకు గురవుతు న్నారు. ఆసుపత్రుల్లో చేరి రూ. వేలల్లో వ్యయం చేయాల్సి వస్తోంది. పల్లె లు, పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడ బడితే అక్కడ కుక్కలు గుం పులు గుంపులుగా సంచరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ప్రధానం గా మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులు కుక్క కాటుకు ఎక్కువగా గురవు తున్నారు. కుక్కలు సంతతి పెరిగి వీధుల్లో కనిపించిన వారిని గాయపరు స్తున్నాయి. జిల్లా కేంద్రంలో మినహా ఇతర ప్రాంతాల్లో ఎనిమల్ బర్త్ కంట్రోల్ (ఎబీసీ) సెంటర్లు లేకపోవడం వల్ల సమస్య పరిష్కారానికి నో చుకోవడం లేదు. కుక్కలు, కోతుల సంతతిని నిరోధించడానికి అవసర మైన చర్యలు నామమాత్రంగానే తీసుకుంటున్నారన్న విమర్శలున్నాయి.

సాధ్యమైనంత త్వరగా చికిత్స అందించాలి...

- డాక్టర్ సమీయోద్దిన్, డీఎంహెచ్‌వో



ఎలాంటి వ్యక్తులయిన కుక్క, కోతి, పాము, తేలు, ఎలుక తదితర వాటి కాటుకు గురైతే సాధ్యమైనంత తొందరలో ఆసుపత్రికి చేర్చాలి. ప్రాథమిక చికిత్స చేసి వైద్యుల పర్యవేక్షణలో పూర్తి స్థాయి చికిత్స అందేలా జాగ్రత్త లు తీసుకోవాలి. ఆసుపత్రుల్లో సంబంధిత మందులు అందుబాటులో ఉం టాయి. నాటు వైద్యం జోలికి పోకుండా నిపుణులైన వైద్యులను సంప్రదిం చి చికిత్స తీసుకోవాలి.

భయాందోళనకు గురికావద్దు...

- డాక్టర్ జి సాకేత్ రెడ్డి, మానసిక వైద్య నిపుణులు



విషపు జీవుల కాటుకు గురైన వ్యక్తి భయాందోళనకు గురికాకుండా ఉండాలి. సమీప ప్రాంతంలోని ఆసుపత్రులకు వెళ్లి నిపుణులైన వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి. దీంతో పాటు మానసిక ధైర్యంతో వ్యవ హరించాలి. చుట్టు పక్కల ఉన్న వ్యక్తులు అవసరమైన ధైర్యాన్ని అందించాలి. పాములు కాటు వేసిన పలు సందర్భాల్లో విషం కంటే భయంతో పలువురు చనిపోతుంటారు. ప్రభుత్వం అందుబాటులో ఉంచే టెలిమా నస్‌లో సైతం సంప్రదించాలి.

బూత్ స్థాయినుంచి 'హర్ ఘర్ తిరంగా' నిర్వహించాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి


సమావేశంలో మాట్లాడుతున్న బోగ శ్రావణి

జగిత్యాల అర్బన్, ఆగస్టు 11: భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ పిలుపు మేరకు ఈ నెల 11 నుంచి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని స్థానిక కమల నిలయంలో బూత్ స్థాయి ముఖ్య నాయకుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ ఆగస్టు 11 నుంచి 15వ తేదీ వరకు తిరంగ యాత్ర, బైక్ ర్యాలీలు, సామూహిక గీతాలాపన, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరణ వంటి కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. చిన్న, పెద్ద ఇళ్లు అనే బేధభావన లేకుండా జెండాను ఎగరవేసి, త్రివర్ణ పతాక ఔనత్యాన్ని హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రజలకు చాటి చెప్పాలని వివరించారు. దేశ విభజన, చీకటి అధ్యయనాన్ని స్మరించుకుంటూ స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు, స్మారక చిహ్నాలకు నివాళులు ఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వివిధ హోదాల బాధ్యులు యాదగిరి బాబు, వడ్డేపల్లి శ్రీనివాస్, జుంబర్తి దివాకర్, రంగు గోపాల్ తదితరులున్నారు.

అందుబాటులోకి నూతన ఎస్పీ కార్యాలయం

ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాలరూరల్, ఆగస్టు 11 : జిల్లా కేంద్రంలో పరిపాలన సౌలభ్యం కోసం నిర్మించిన నూతన ఎస్పీ కార్యాలయం నేటి నుంచి ప్రజలకు అందుబాటులోకి వస్తుందని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సౌకార్యార్థం జిల్లా కేంద్రంలో నిర్మించిన పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తుందని, ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.

ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడి మృతి

కోరుట్ల, ఆగస్టు 11 : చికిత్స పొందుతూ ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆదివారం రాత్రి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని రథాలపంపునకు చెందిన సాదుల వినయ్ (27) ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడుగా కొనసాగుతున్నాడు. రథాల పంపు వద్ద తల్లిదండ్రులతో ఉంటున్నాడు. వినయ్ శనివారం సాయంత్రం ఇంట్లో పురుగుల మందు తాగి తన గదిలో పడి ఉండటాన్ని గమనించిన కుటుంబ సభ్యులు కోరుట్ల పట్టణంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచలన మేరకు కరీంనగర్‌కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. వినయ్ ప్రేమ విఫలం కావడంతో ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ధరణితో రైతులు, ఉద్యోగులు ఇబ్బందిపడ్డారు

- నూతన ఆర్వోఆర్ చట్టంతో సమస్యలన్నింటికి పరిష్కారం చూపాలి
- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి
- ట్రెసా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సదస్సు



కార్యక్రమలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

కరీంనగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో రైతులు, ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన నూతన ఆర్వోఆర్ ముసాయిదా బిల్లుపై తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపాదించిన ముసాయిదా బిల్లుపై వివిధ వర్గాల తో చర్చించాలన్నారు. ప్రజలకు పట్టాదారులకు రైతులకు మరింత మేలు జరిగే విధంగా చట్టం రూపకల్పనలో సహకరించాలని సూచించారు. కొత్త రెవెన్యూ చట్టం ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపే విధంగా ఉండాల న్నారు. రెవెన్యూ ఉద్యోగులు ప్రభుత్వానికి కళ్లు, చెవుల లాంటి వారని, గ్రామ స్థాయి రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరిచి ఒక మంచి చట్టం ద్వారా తెలంగాణ ప్రజలకు మేలైన సర్వీసులు అందిస్తామని తెలియజేశారు. డీసీసీ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన రెవెన్యూ చట్టంలో పొందుపరచవలసిన వివిధ అంశాలను, రైతులకు పట్టాదారులకు అందించవలసిన సర్వీసులను వివరించారు. ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కొత్త చట్టం చేసే ముందు వివిధ వర్గాల నుంచి సూచ నలను తీసుకోవడం శుభపరిణామమన్నారు. నూతన చట్టం అమలుకు సంబంధించి అసోసియేషన్ ద్వారా సూచనలు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా రెవెన్యూ ఉద్యోగులు ప్రజలకు సేవ చేస్తున్నారని, రెవెన్యూ వ్యవస్థ బలంగా ఉంటే అది సాధారణ ప్రజలకు ఉపయో గకరంగా ఉంటుందని సూచించారు. వీరిరువురు కొత్త చట్టంలో ఆర్డీవో, అప్పిలేట్ అథారిటీగా ఉండాలని కలెక్టర్ స్థాయిలో రివిజన్‌కు అవకాశం ఉండాలని సూచించారు. రిటైర్డ్ రెవెన్యూ అధికారులు గౌరిశెట్టి మనోహర్, గంప శంకరయ్య, చంద్రయ్య, ప్రభాకర్, సుదర్శనచారి, ఈశ్వర్ సూచనలు అందించారు. కార్య క్రమంలో కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, వీఆర్వో ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోల్కొండ సతీష్, టీఎన్జీవోస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ట్రెసా రాష్ట్ర కమిటీ సభ్యులు రియాజ్, నిరంజన్, చైతన్య, వివిధ జిల్లా కమిటీల అధ్యక్షులు రమన్ రెడ్డి, వకీల్, కిషన్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్ల పరిశీలన


ఏర్పాట్లు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

జగిత్యాలరూరల్, ఆగస్టు 11 : పట్టణంలోని పరేడ్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో భాగంగా రెవెన్యూ సిబ్బందితో కలిసి జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు ఆదివారం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ త్వరితగతిన అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

బీర్‌పూర్, ఆగస్టు 11: ప్రభుత్వం మాటా ఇచ్చిన మాదిరిగానే ఆరు గ్యారంటీలు అమలు చేయడానికి కట్టుబడి ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి గ్రామంలో గల రామలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెం దిన పలువురికి 16 లక్షల 65 వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని ప్రకటించిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి తీరు తుందని అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం పక్షాన ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలతో, నాయకులతో పార్టీలకు అతీతంగా మంచి అనుబంధాలు ఉన్నాయన్నారు. 31 వేల కోట్లతో ఏక కాలంలో రుణమాఫీ అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రజారోగ్యం మెరుగు పడుతుందని, పట్టణాలలో, పల్లెల్లో ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో వివిధ పనులు చేశామన్నారు. సీఎం సహాయనిధి నిరుపేదల పాలిట ఒక వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో కెడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్‌రావ్, మందాటి సాగర్ రావ్, నాయకులు నారపాక రమేష్, ముక్క వెంకటేష్ యాదవ్, జక్కి నపల్లి శ్రీనివాసరావ్, మాజీ సర్పంచ్‌లు పర్వతం రమేష్, యేసు దాసు, చుంచు శారద నరేందర్, సుగుణ మారుతి, స్వప్న సాగర్, లక్ష్మీ అశోక్, మరియ రాజేశంలతో పాటు నాయకులు కార్యకర్తలు, సీఎం సహాయ నిధి లబ్దిదారులు పాల్గొన్నారు.

మరమ్మతుకు నోచుకోని తుమ్మలమాటు కట్ట

● పట్టించుకోని అధికారులు ● ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు


మట్టి కొట్టుకుపోయిన తుమ్మలమాటు కట్ట

కొడిమ్యాల, ఆగస్టు 11 : మండలంలోని అప్పారావుపేట గ్రామ శివారులోని తుమ్మలమాటు(తాతమ్మ మాటు) మట్టి కట్ట గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు కొట్టుకు పోయింది. సుమారు 30 ఏళ్ల క్రితం అప్పటి నీటి పారుదల శాఖ అధికారులు నిర్మించిన తుమ్మల మాటు మాత్రం పటిష్టంగా ఉంది. మాటుకు ఎడమ వైపు ఉన్న మట్టి కట్ట కొట్టుకుపోవటంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఏడాది కాలంగా కట్ట సమీపంలోని భూముల్లో పంటలు పండించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తుమ్మల మాటు నుంచి లింక్ కెనాల్ ద్వారా నీరు పూడూర్ తుమ్మల కుంటకు, అక్కడ నుంచి మండలంలోని నమిలికొండ జాఫర్‌ఖాన్ చెరువులోకి వెలుతుంది. ఏడాది కాలంగా తుమ్మలకుంటకు, జాఫర్‌ఖాన్ చెరువు తుమ్మల మాటు నుంచి నీరు వెళ్లక పోవటంతో ఈ ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. కట్ట మరమ్మతును సంబంధిత అధికారులు పట్టిం చుకోవటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు పట్టించుకొని తుమ్మలమాటు కట్ట మరమ్మతు చేయాలని కోరుతున్నారు.

మట్టికట్టను పటిష్టంగా నిర్మించాలి

వెల్మల రాంరెడ్డి(మాజీ సర్పంచు-పూడూర్)



తుమ్మలకుంట మాటుకు తెగిపోయిన మట్టి కట్టను సంబంధిత అధికారులు పటిష్టంగా నిర్మించాలి. తుమ్మలకుంట మాటు కట్ట నిర్మాణం చేసినట్లయితే పడమటి వైపు అర కిలో మీటరు దూరం తాతమ్మ దేవాలయం వరకు బ్యాక్ వాటర్ నిలుస్తుంది. ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయి. నాచుపల్లి, అప్పారావుపేట గ్రామాల రైతులకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుంది.

అంచనాలు పంపించాం

రాజేష్‌ఖన్నా, ఇరిగేషన్ ఏఈ-కొడిమ్యాల



తుమ్మలమాటు కట్ట నిర్మాణం కోసం 40లక్షల రూపాయల అంచనాలను ప్రభుత్వానికి ఇప్పటికే పంపించాము. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే కట్ట పనులను చేపట్టుతాం. రైతుల సమస్యలను పరిష్కరిస్తాం.

అట్రాసిటీ కమిటీలో చోటు


కురిసెంగ వేణు

రాయికల్, ఆగస్టు 11: రాయికల్ పట్టణానికి చెందిన ఆదివాసి దళిత హక్కుల ఉద్యమకారుడు కురిసెంగ వేణుకు జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీలో మరోసారి చోటు దక్కింది. ఆయన ఆదివాసి దళిత హక్కుల కోసం చేస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం అవకాశం కల్పించడం పట్ల ఆదివాసి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ యాక్ట్ అనుకూలంగా విజిలెన్స్ విభాగంలో విధులు సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు.

ఆపీ, రోటరీ ఆధ్వర్యంలో ఉచిత శస్త్రచికిత్సలు

జగిత్యాల అర్బన్, ఆగస్టు 11: పట్టణంలోని పావని కంటి ఆసుపత్రిలో ఆపి, రోటరీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిరుపేదలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. జగిత్యాల నియోజకవ ర్గాని కి చెందిన 17 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి అద్దాలు మందులు అందజేశారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

జగిత్యాలరూరల్, ఆగస్టు 11: జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌లో ఓ ఇంటిలో ఆదివారం పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్‌చేసి వారి వద్ద నుంచి రూ.6900 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. విద్యానగర్‌లో ఇంటి యజమాని పేకాటరాయుళ్లకు ఇల్లు అద్దెకు ఇచ్చి పేకాట ఆడిస్తున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు పేకాట శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి స్వల్పగాయాలు

శంకరపట్నం, ఆగస్టు 11: శంకరపట్నం మండలం తాడికల్ శివారులో కర్ర లోడుతో వెళ్తున్న లారీ, బస్సు ఎదురెదురుగా ఢీకొనడంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కరీంనగర్ నుంచి వరంగల్ వైపు వెళ్తుంది. వరంగల్ వైపు నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న కర్ర లోడుతో ఉన్న లారీ కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారిపై తాడికల్ శివారులోని పెద్దమ్మ గుడి సమీపంలో ఢీకొనడంతో లారీలో ఉన్న కర్రలు బస్సు అద్దాలకు తగలడంతో పగిలి పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.

గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ నాయక్

కరీంనగర్ టౌన్, ఆగస్టు 11: గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జిల్లాకు చెందిన బాదవత్ భాస్కర్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఏబీఎస్ఎస్ కార్యాలయంలో గిరిజన విద్యా సంఘం జాతీయ, రాష్ట్ర కార్యవర్గ ఏర్పాటు సమావేశంలో ఆయ నను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.ఎన్నిక పట్ల గిరిజన విద్యార్థి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

మల్యాల, ఆగస్టు 11: మండలంలోని మద్దుట్లలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం జరిగింది. ఈ సంఘటనలో 15తులాల బంగారు నగలను దొంగలు ఎత్తుకెళ్లారు. మల్యాల ఎస్సై నరేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సామల దేవయ్య అనే వ్యక్తి నెల రోజుల క్రితం మల్యాలలోని కూతురు ఇంటికి వచ్చి ఉంటున్నారు. గురువారం దేవయ్య మద్దుట్లకు వెళ్లి రాగా ఆదివారం కూడా మరోసారి వెళ్లాడు. ఇంటి తాళం తీసి ఉండడంతో అనుమానం వచ్చిన ఆయన ఇంట్లోకి వెళ్లి పరిశీలించాడు. బంగారం కనిపించకపోవడంతో దొంగతనం జరిగినట్లు నిర్ధారించుకొని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సీఐ నీలం రవి, ఎస్సై నరేష్ సంఘటన స్థలం పరిశీలించారు. జాగిలాలు, క్లూస్ బృందాలతో గాలింపు చేపట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ, ఎస్సై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణంలో ప్రమాదం

● కాగజ్‌నగర్‌కు చెందిన సెంట్రింగ్ కార్మికుడి మృతి

కళ్యాణ్‌నగర్, ఆగస్టు 11: గోదావరిఖని ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో ఎమర్జెన్సీ యూనిట్ భవన నిర్మాణంలో శనివారం రాత్రి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సిర్పూర్ కాగజ్‌నగర్‌కు చెందిన సెంట్రింగ్ కార్మికుడు వాగడి గణేష్ (26) మృతి చెందాడు. శనివారం రాత్రి సెంట్రింగ్ పనిచేసి భోజనం తరువాత సెంట్రింగ్ జరిగిన చోటే తోటి కార్మికులతో కలిసి పడుకున్నాడు. పైన దోమలు ఉన్నాయంటూ మిగతా కార్మికులు కిందకు దిగారు. కానీ గణేష్ అక్కడే పడుకున్నాడు. ఆదివారం జామున వర్షం పడుతుండంతో కిందకు దిగే క్రమంలో జారి లిఫ్ట్ కోసం తవ్విన గొయ్యిలో పడిపోయాడు. అందులో నీరు ఉండడంతో ఊపిరి ఆడక మృతి చెందాడు. కాగా మృతుని కుటుంబానికి కాంట్రాక్టర్ రూ.6.5లక్షల నష్టపరిహారం చెల్లించినట్టు సమాచారం. గణేష్ సోదరుడు చందు ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR బికాస్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టేన్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ఎస్2 సోమ - మల్లాపూర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR బికాస్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టేన్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ఎస్2 సోమ - మల్లాపూర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఆలయాల్లో శ్రావణ సందడి

● వేములవాడలో కోడె మొక్కుకు మూడు గంటల సమయం


వేములవాడలో పోటెత్తిన భక్తులు

వేములవాడ కల్చరల్, ఆగస్టు 11: వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శ్రావణం మాసం ఆదివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో రాజన్న ఆలయానికి భక్తులు తరలివచ్చారు. ఆలయ కల్యాణ మండపంలో తలనీలాలు సమర్పించిన భక్తులు, ధర్మగుండంలో పవిత్ర స్నానాలను ఆచరించారు. ఉదయం 10.15 గంటలకు బ్రేక్ దర్శనం అమలు కావడంతో టికెట్స్‌కు కోసం భక్తులు బారులు తీరారు. గంటల సమయంలో సుమారుగా 450 టికెట్స్ ఇచ్చారు. కోడెమొక్కు క్యూలైన్‌లో భక్తులు సుమారుగా మూడు గంటల పాటు నిరీక్షించారు. ఆయా క్యూలైన్‌ల ద్వారా భక్తులు ఆలయంలోకి ప్రవేశించి రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కును చెల్లించుకున్నారు. రాజన్న ఆలయానికి ఆదివారం 30 వేల మంది భక్తులు వచ్చినట్టు అధికారులు అంచనా వేశారు. భక్తుల తాకిడి పెరగడంతో ఈవో వినోద్‌రెడ్డి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. అన్నదాన సత్రంలో భక్తులను కలిసి భోజనం నాణ్యతపైన ఆరా తీశారు. రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఆలయ సూపరింటెండెంట్ తిరుపతిరావు, అల్లి శంకర్, ఎడ్ల శివసాయిలు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

కొండగట్టులో ముగిసిన శ్రావణ సప్తాహ ఉత్సవాలు

మల్యాల : కొండగట్టు అంజనేయస్వామి సన్నిధిలో వారం రోజులుగా నిర్వహిస్తున్న శ్రావణ సప్తాహ ఉత్సవాలు ఆదివారంతో ముగి శాయి. చివరిరోజు ఆంజనేయస్వామికి 108 అష్టోత్తర శతకళశాభిషేకం, సహస్రనామ అర్చనను అర్చకులు ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి, అమ్మవారికి అభిషేకార్చన, సహస్రనామ కుంకుమార్చనతో పాటు ఒడిబియ్యం సమర్పించారు.

ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలో ఆదివారం భక్తజన సందడి నెలకొంది. శ్రావణ మాసం పురస్కరించుకుని స్థానిక లక్ష్మీ నరసింహస్వామి అను బంధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తులు ఆలయాలకు చేరుకుని పూజలు నిర్వహించారు. అంతకు ముందు స్థానిక లక్ష్మీ నరసింహస్వామి అను బంధ ఆలయాల్లో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్, ఆలయ వేదపండితులు రమేష్‌శర్మ, సా మవేద పండితులు ముత్యాలశర్మ, పాలెపు ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.


కొండగట్టులో అష్టోత్తర శతకళశాభిషేకం చేస్తున్న అర్చకులు


ధర్మపురి గోదావరి వద్ద భక్తులు


ధర్మపురి ఆలయంలో..

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

● తెలంగాణ రెసిడెన్షియల్ విద్యాలయాల కార్యదర్శి రమణకుమార్

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 11 : మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర రెసిడెన్షియల్ విద్యాలయల కార్యదర్శి రమణకుమార్ ఆదేశించారు. ఆదివారం గురుకుల పాఠశాలను డీఈ యూసీఫ్‌తో కలిసి ఆయన సందర్శించారు. పాఠశాలలో మృతి చెందిన విద్యార్థుల వివరాలు, ఘటనకు సంబంధించిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. 15 రోజుల వ్యవధిలో గురుకుల పాఠశాలల్లో ఇద్దరు విద్యార్థులు అనుమానాస్పదంగా మృతి చెందడం, మరో నలుగురు అస్వస్థతకు గురికావడం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కలిగించిందన్నారు. పాఠశాలలో చేస్తున్న పనులను పరిశీలించి, ఇంకా అవసరమైన వాటి గురించి నివేదిక ఇవ్వాలని నిర్వహకులకు సూచించారు. పనులు చేస్తున్న అధికారులు, నిర్వాహకులకు సూచనలు చేశారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం గురుకులంలో అధికారులు, నిర్వాహకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, గదులు, స్నానపు గదులు, కిటికీలు ఏర్పాటు, దోమలు, విషపు కిటకాలు కుట్టకుండా ఏర్పాటు చేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న రేకుల షెడ్లు, పాడు భవనాలను కూల్చివేయాలని, పారిశుధ్యం పనులను చేపట్టాలన్నారు. నూతన భవనంలో కరెంట్, ఫ్లబింగ్ ఏర్పాటు, గదులలో అస్థవ్యస్తంగా ఉన్న కిటికీలకు మరమ్మతులు చేయించాలన్నారు. పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థులు మొండి మోక్షిత్, హేమంత్‌ల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇరువురి విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని, వారు కోలుకుంటున్నట్లు నిజామాబాద్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల ఇన్‌చార్జి డీసీవో శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విద్య సాగర్, మైపాల్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్య దర్శులు, ఆసీఫ్, అశోక్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.


పెద్దాపూర్ గురుకులంను పరిశీలిస్తున్న టీజీఆర్ఎస్ కార్యదర్శి రమణకుమార్

రేషన్ బియ్యం పట్టివేత

ఇల్లందకుంట, ఆగస్టు 11: ఇల్లందకుంట మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన లోకిని రాజేష్ అనే వ్యక్తి పేద ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. ఇల్లందకుంట ప్రధాన కూడలి వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 25క్వింటాళ్ల బియ్యం పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజకుమార్ తెలిపారు.

చెంజర్లలో 10 క్వింటాళ్ల బియ్యం..

మానకొండూర్ : మండలంలోని చెంజర్ల గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన దరావత్ నర్సింహ శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామంలో నివసిస్తున్నాడు. ప్రతి రోజు తన ఆటోలో గ్రామాలలో రేషన్ బియ్యాన్ని సేకరిస్తుంటాడు.

అందులో భాగంగా ఆదివారం 10క్వింటాళ్ల బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ సదన్‌కుమార్ తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్‌జీటీలకు ఓటు హక్కు కల్పించాలి

● టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

సిరిసిల్ల రూరల్, అగస్టు 11: రాష్ట్రంలో జరుగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలోపు ఎస్‌జీటీలకు ఓటు హక్కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతూరి మహేందర్‌రెడ్డి కోరారు. సిరిసిల్ల పట్టణంలోని శివనగర్ కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో ఆదివారం టీపీటీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్‌జీటీలపైన వివక్ష చూపడం సరైందికాదని వారి సమస్యలు అందరూ పట్టించుకోవాలంటే ముందుగా వారికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును కల్పించాలన్నారు. అలాగే 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేస్తూ వారిని స్థానిక ప్రాంతాలకు బదిలీ చేయాలన్నారు. అలాగే సీపీఎస్ రద్దుకు సహకరిస్తూ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్ని ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి డీఈడీతోపాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఆర్థికశాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని అలాగే పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. పీఆర్సీ కమిటీ రిపోర్టును వెంటనే తెప్పించి అమలు చేయాలన్నారు. మోడల్‌స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు పూర్తిచేసి 010 ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. కేజీబీవీ, యూఆర్ఎస్ ఉపాధ్యాయులు ఎస్ఎస్ఏ సిబ్బందికి కనీస మూల వేతనం చెల్లించాలని, కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు 27 సెలవులు మంజూరు చేయాలన్నారు. ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని 010 ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుమాల రామ్‌నాథ్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ పూరెల్లి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు పురుషోత్తం, సత్తు రవీందర్, విక్కుర్తి అంజయ్య, జిల్లా కార్యదర్శులు శ్రీధర్, డబ్బెడ హన్మాండ్లు, నాయకులు మైలారం తిరుపతి, బొజ్జ కృష్ణ, దేవేందర్, ఉపేందర్, మధుసూదన్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

టీజీఎన్పీడీసీఎల్‌లో అధికారులకు ర్యాంకులు

● డిస్కం స్థాయిలో ఎస్ఈ గంగాధర్‌కు, కరీంనగర్ రూరల్ ఏడీఈ కొలుపుల రాజుకు ప్రథమ ర్యాంకులు


ఎస్ఈ గంగాధర్

గణేశ్‌నగర్, ఆగస్టు 11: ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసీఎల్) సీఎండీ కె.వరుణ్‌రెడ్డి జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించి వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులకు వారి పని తీరును బట్టి ర్యాంకింగ్స్ ఇచ్చారు. ఎన్పీడీసీఎల్ స్థాయిలో కరీంనగర్ ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ ప్రథమ ర్యాంకు, డివిజనల్ స్థాయిలో కరీంనగర్ డీఈ జె.రాజం ప్రథమ ర్యాంకు సాధించారు. కరీంనగర్ రూరల్ ఏడీఈ కొలుపుల రాజు ప్రథమ ర్యాంకు, టౌన్ వన్ ఏడీఈ సాయినేని నరేందర్, బొమ్మకల్ ఏఈ తిరుపతికి ప్రథమ ర్యాంకు, నజియాబేగంలు ర్యాంకులు సాధించారు. ర్యాంకులు సాధించిన అధికారులను విద్యుత్ శాఖ సిబ్బంది అభినందించారు.


రూరల్ ఏడీఈ, కొలుపుల రాజు

రెచ్చగొట్టి దోచుకోవడమే బీఆర్ఎస్ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మృత్యుంజయం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 11: తెలంగాణ మలి దశ ఉద్యమం నాటి నుంచి గత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సామాన్యులను రెచ్చగొట్టి దోచుకోవడమే పనిగా పెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కటుకం మృత్యుంజయం ఆరోపించారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతోందని పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజాపాలనను సాగిస్తోందని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. కొన్ని సాంకేతిక లోపాల వల్ల కొందరు రైతులకు రుణమాఫీ వర్తించలేదని, అలాంటి రైతులు అధైర్యపడవద్దని అన్నారు. వివరాలను సరిచేసి మాఫీ వర్తించేలా చర్యలు తీసుకుంటోందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పెట్టుబడులను ఆకర్షించేందుకు విదేశాల్లో పర్యటిస్తుంటే ఆయన అక్కడే పోటీ చేస్తారేమోనని ప్రతి పక్ష పార్టీ ప్రజాప్రతినిధి పేర్కొనడం సిగ్గు చేటని అన్నారు. పెట్టుబడులతో పాటు పరిశ్రమలను తెలంగాణలో ఏర్పాటు చేసి నిరుద్యోగుల ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని అన్నారు. ఉద్యమ సమయంలో యువతను రెచ్చగొట్టి ప్రాణాలను బలితీసుకున్న బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినా ఆ కుటుంబాలను ఆదుకోకపోవడం అన్యాయమని అన్నారు. బీఆర్ఎస్ అరాచకాలను సహించలేని తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రజలు ఛీదరించుకున్నా బీఆర్ఎస్ నేతల బుద్ధి మారలేదని ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతోందని మృత్యుంజయం అన్నారు. సమావేశంలో నాయకులు లక్ష్మారెడ్డి, నర్సయ్య, గౌస్, లింగాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చాగౌడ్, రాములు, కృష్ణమూర్తి, తిరుపతి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మృత్యుంజయం

విద్యుదాఘాతంతో యువతి మృతి


అరుణ(ఫైల్)

కోరుట్ల, ఆగస్టు 11 : కోరుట్ల పట్టణంలోని బాలాజీ రోడ్డుకు చెందిన యువతి హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లో విద్యుదాఘాతంతో మృతి చెందింది. ఈ ఘటన కోరుట్లలో విషాదం నింపింది. యువతి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... బాలాజీ రోడ్డుకు చెందిన చిలుముల రాధాకృష్ణ-భూమ్మక్క దంపతులకు ముగ్గురు కుమారులు, కూతురు అరుణ (25) ఉన్నారు. అరుణ డిగ్రీ పూర్తి చేసి హైదరాబాదులోని ఎల్‌బీనగర్‌లో మూడేళ్ల నుంచి ఒక ట్రావెల్‌లో పనిచేస్తోంది. శనివారం సాయంత్రం సమయంలో ట్రావెల్‌కు ఉన్న బోర్డును సవరిస్తుండగా పక్కన ఉన్న విద్యుత్ తీగకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై కింద పడిపోయినట్లు బంధువులకు అక్కడ ఉన్న వారు సమాచారం అందించారు. ట్రావెల్ వారు చికిత్స నిమిత్తం అరుణను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న సమయంలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బంధువులు హైదరాబాద్‌కు వెళ్లి అరుణ మృతిపై అక్కడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోస్ట్‌మార్టం నిర్వహించి మృతదేహాన్ని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆదివారం రాత్రి సమయంలో అరుణ మృతదేహం కోరుట్ల పట్టణానికి చేరుకుంది. కూతురు మృతితో తల్లిదండ్రుల రోధనలు మిన్నంటాయి.

కౌన్సిలర్‌పై కేసు నమోదు

కోరుట్ల, ఆగస్టు 11: పట్టణంలోని 23వ వార్డు కౌన్సిలర్ మ్యాడవేణి నరేష్‌పై పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ ఆదివారం తెలిపారు. నరేష్ సామాజిక మాధ్యమంలో అస్యభకరమైన పోస్టు చేశాడు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నం చేస్తున్నాడన్న ఉద్దేశం పోస్టులో ఉండడంతో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు స్థానిక సీఐ సురేష్ బాబు పర్యవేక్షణలో సుమోటో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 11: ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్‌నగర్ గ్రామ బస్టాండు సమీపంలోని కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారిపై ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో కోనరావుపేట మండలం మర్తన్నపేటకు చెందిన వృద్ధుడు సూర బుచ్చయ్య(65) అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసుల కథనం మేరకు.. కోనరావుపేట మండలం మర్తన్నపేటలోని బుచ్చయ్య తన వాహనంపై సిరిసిల్ల నుంచి ఎల్లారెడ్డిపేట వైపునకు వస్తున్నాడు. హరిదాస్‌నగర్ గ్రామానికి చెందిన నాంపల్లి నర్సింలు గ్రామ శివారులోని ఓ టీస్టాల్ వద్ద టీ తాగి తన వాహనంపై ఎదురుగా వెళుతున్నాడు. ఒక్కసారిగా వాహనాన్ని తన ఇంటి వైపునకు మళ్లించడంతో అటు వైపు నుంచి వస్తున్న బుచ్చయ్య వాహనం ఢీకొట్టింది. తీవ్రగాయాల పాలైన సూర బుచ్చయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఎల్లవ్వ, నలుగురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

చెరువు తూము తీయడానికి వెళ్లి రైతు మృతి

ఎలిగేడు, ఆగస్టు 11: మండలంలోని ర్యాకల్‌దేవ్‌పల్లి గ్రామంలో పెద్దచెరువు తూము తీయడానికి వెళ్లి పూసాల గ్రామానికి చెందిన కంకణాల కొంరయ్య(50) మృతిచెందాడని జూలపల్లి ఎస్సై శ్రీధర్ తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఉస్కెం స్వామితో కలిసి కొంరయ్య ఇద్దరు వ్యవసాయ పనుల నిమిత్తం సాగునీటి కొరకు పెద్దచెరువు వద్దకు వెళ్లి తూము దగ్గర ఉన్న చెత్తాచెదారం తీసే క్రమంలో కొంరయ్య నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి తూములో ఇరుక్కొని మృతిచెందాడు. మృతుడి భార్య కంకణాల స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై శ్రీధర్ తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుర్లు, ఒక కొడుకు ఉన్నారు.

రిపేర్‌కు ఇచ్చిన ఫోన్ ఇవ్వడం లేదని ఆత్మహత్యాయత్నం

జగిత్యాలరూరల్, ఆగస్టు 11 : జగిత్యాల పట్టణంలోని ఓ సెల్‌పాయింట్‌లో రిపేర్‌కోసం ఇచ్చిన సెల్‌ఫోన్ ఇవ్వడం లేదని కోరుట్ల మండలం చిన్న మెట్‌పెల్లి చెందిన రమేష్ అనే వ్యక్తి జగిత్యాల బస్టాండ్‌లో బ్లేడ్‌తో చేయికోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుడు రమేష్ మేస్త్రీ పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు. జగిత్యాలలోని ఓ సెల్‌పాయింట్‌లో మూడు రోజుల క్రితం తన సెల్‌ను రిపేరు నిమిత్తం ఇచ్చాడు. మూడు రోజులు గడిచినా ఫోన్ ఇవ్వడం లేదని మనస్థాపం చెందాడు. ఈ క్రమంలో రమేష్ మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. రమేష్‌కు తీవ్ర రక్తస్రావం కావడంతో గమనించిన ప్రయాణికులు వెంటనే 108కు ఫోన్‌చేసి సమాచారం అందించగా సిబ్బంది అక్కడికి చేరుకొని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి



సత్యేంద్రనాయక్, దేవాదత్ నాయక్(ఫైల్)

కోల్‌సిటీ, ఆగస్టు 11: గోదావరిఖని గంగానగర్ వద్ద శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దేవాదత్ నాయక్(28), సత్యేంద్ర నాయక్(19) మృతి చెందారు. వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఉత్తరప్రదేశ్ అలీఘడ్‌కు చెందిన వీరు మంచిర్యాలలోని సీఎంఆర్ షాపింగ్ మాల్ ముందు మెహందీ వేస్తూ జీవిస్తున్నారు. కోల్‌బెల్ట్‌లోని పెళ్లిళ్లకు, ఇతర వేడుకలకు మెహందీ వేస్తారు. శనివారం రాత్రి ఫైటింక్లయిన్‌కాలనీలోని ఒక వివాహ వేడుకలకు మెహందీ వేసి తిరిగి మోటార్ సైకిల్‌పై మంచిర్యాలకు వెళుతుండగా గంగానగర్ వద్ద రాజీవ్ రహదారిపై కంటైనర్ అతివేగంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. కాగా వాహనాన్ని బసంత్‌నగర్ టోల్‌గేట్ సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించారు. సీఎంఆర్ షాపింగ్ మాల్ సృజన్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు.

మెట్‌పల్లి ఏఎస్సై, హెడ్‌కానిస్టేబుల్ ఎస్పీ కార్యాలయానికి అటాచ్డ్

జగిత్యాలరూరల్, ఆగస్టు 11: మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్ ముందు మహిళను లాఠీతో కొట్టిన వ్యవహారంలో మెట్‌పల్లి ఏఎస్సై అంజనేయులు, హెడ్‌కానిస్టేబుల్ అశోక్‌ను జిల్లా హెడ్‌క్వార్టర్‌కు బదిలీ చేస్తూ ఎస్పీ అశోక్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలో దంపతులు గొడవ పడుతున్న క్రమంలో స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై ఆంజనేయులు, హెడ్‌కానిస్టేబుల్ అశోక్ మహిళపై దురుసుగా ప్రవర్తించి, లాఠీతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన ఎస్పీ అశోక్‌కుమార్ ఇద్దరిని ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారు.

కొనసాగుతున్న ఎత్తిపోతలు

ధర్మారం/బోయినపల్లి/ఇల్లంతకుంట, జూలై11: ధర్మారం మండలం నందిమేడారంలో గల నంది రిజర్వాయర్‌లో ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఎల్లంపల్లి నుంచి ఒక పంప్ మోటర్ ద్వారా 3,150 క్యూసెక్కుల నీటిని నంది రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలను ఎత్తిపోస్తున్నారు. ఇక్కడి నుంచి కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్‌లో గల గాయత్రీ పంప్ హౌస్‌లోకి తరలిస్తున్నారు. మిడ్‌మానేరు ప్రాజెక్టులోకి ఎల్లంపల్లి నుంచి గాయత్రీ పంప్‌హౌస్ ద్వారా 3,700 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318 మీటర్లకు ప్రస్తుతం 313.18 ఉండగా, నీటి నిల్వ సామర్థ్యం 27.54 టీఎంసీలకు ప్రస్తుతం 16.74 టీఎంసీల మేరకు నీరు నిల్వ ఉంది. మిడ్‌మానేరు నుంచి ఇల్లంతకుంట మండలం అనంతగిరి సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌కు 6,400 నీటిని తరలిస్తున్నారు. 3.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్‌లో ప్రస్తుతం 1.16టీఎంసీల నీరు ఉంది. మధ్యమానేరు నుంచి 6,400 క్యూసెక్కుల నీటిని రెండు పంపుల ద్వారా ఎత్తిపోస్తుండగా సిద్దిపేట జిల్లా రంగనాయకసాగర్‌కు 6600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

కాకతీయ కాలువకు కొనసాగుతున్న నీటి విడుదల

జగిత్యాల, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): వానాకాలం పంటల సాగు కోసం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు నీటి విడుదలను ఆదివారం అధికారులు కొనసాగించారు. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు 2,750 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఎస్సారెస్పీలోకి 3,583 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 47.25 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 3,583 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

పాఠశాలలకు ప్రహరీలు నిర్మించరా..?

● పట్టింపులేని పాలకులు, అధికారులు

● పశువుల సంచారంతో బోధనాభ్యాసానికి ఆటంకం

కథలాపూర్, ఆగస్టు 10 : ప్రశాంత వాతావరణంలో బోధనాభ్యసం జరిగితేనే విద్యార్థుల్లో పఠనాసక్తి పెరగడానికి అవకాశం ఏర్పడుతుంది. తరచూ మధ్యలో ఆటంకాలు ఏర్పడితే చదువుపై విసుగు వస్తుందని విద్యా శాఖ నిపుణులు చెబుతుంటారు. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీ గోడలు లేని కారణంగా విద్యాభ్యాసంకు అవరోధంగా మారుతోందని విద్యార్థులు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు అనేక సార్లు ఎమ్మెల్యేలు, ఎంపీలకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. పాఠశాలలో ఎన్ని మౌలిక వసతులు ఉన్నప్పటికీ ప్రహరీ గోడలు లేక పోకిరీలు ధ్వంసం చేస్తున్నారు.

● 'అమ్మ ఆదర్శం'లో కలగని మోక్షం

మండలంలో 30 ప్రాథమిక పాఠశాలలు, 4 ప్రాథమికోన్నత, 10 జిల్లా పరిషత్ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో సుమారు 3800 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 98 మంది, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 83 మంది ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారు. గత ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం మన ఊరు..మన బడి కార్యక్రమం కింద నిధులు కేటాయించింది. అదనపు తరగతి గదులు, వంట గదులు, విద్యుద్దీకరణ వంటి పనులు చేపట్టారు. ఆ సమయంలో ప్రహరీ గోడల నిర్మాణాలకు నిధులు కేటాయించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట పలు పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రు. 2.13 కోట్ల నిధులు కేటాయించింది ఈ సర్కారు కూడా ఆ పథకం కింద ప్రహరీగోడ నిర్మాణాలను పట్టించుకోలేదనే విమర్శలు వస్తున్నాయి. కథలాపూర్, బొమ్మెన, పోతారం, చింతకుంట జిల్లా పరిషత్ పాఠశాలలకు ప్రహరీ గోడలు లేవు. దీంతో పాఠశాల ఆవరణలోకి తరచూ గొర్రెలు, మేకలు, పందులు, గేదెలు వస్తుండడంతో తరగతుల నిర్వాహణకు ఆటంకం కలుగుతోందని విద్యార్థులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. కొన్ని సంద ర్భాల్లో ఏకంగా క్లాస్ జరుగుతున్న సమయంలో తరగతి గదుల్లోకి పశువులు వస్తున్నాయని పేర్కొంటున్నారు.



ప్రహరీగోడ లేని కథలాపూర్ పాఠశాల

● ఎస్‌డీఎఫ్ నిధులతో ప్రహరీ నిర్మించా

పులి హరిప్రసాద్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్, పోతారం



పోతారం పాఠశాలకు ప్రహరీ లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతు న్నారు. గ్రామ సమీపంలోనే ఉన్న ఈ పాఠశాల ఆవరణలో పశువులు సంచరి స్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దృష్టికి ఈ సమస్య తీసుకురావడంతో నిధులు కేటాయించారు.

ప్రస్తుతం సగం మేర గోడ నిర్మాణం పూర్తయింది. మిగిలిన పనులకు కూడా నిధుల కేటాయింపుకోసం తన వంతు కృషి చేస్తా.

పద్మశాలి సంఘానికి స్థలం కోసం వినతి



ఎమ్మెల్యే సత్యంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మల్యాల, ఆగస్టు 11: మండల పద్మశాలి సంఘం కోసం స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు సంఘం అధ్యక్షుడు ముల్క మల్లయ్య ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు 40 గుంటల స్థలం కేటాయించాలని కోరారు. ముత్యంపేట శివారులో మల్యాల క్రాస్‌రోడ్డు సమీపంలో గల వరదకాలువ వద్ద అనువైన స్థలం ఉన్నందును సంఘ భవనం ఇతరాత్ర కోసం వినిమోగించుకుంటామని ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సంఘం ఉపాధ్యక్షుడు కస్తూరి విశ్వనాథం, కోశాధికారి బొమ్మకంటి గంగాధర్, ఉదారపు గంగమల్లు, కొండబత్తిని గంగాధర్, పెంట సుధాకర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి, ముత్యం శంకర్, రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

ప్రెస్ అకాడమీ చైర్మన్‌కు ఎస్టీయూ నాయకుల వినతి

జగిత్యాల అర్బన్, ఆగస్టు 11: సమాజ చైతన్యంకోసం తమ జీవితాలను దారపోస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) సంఘ నాయకులు ఆదివారం ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర అనిర్వచనీయం అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులకు కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన దీక్షకు సంఘీభావంగా ఈ వినతిపత్రం సమర్పించామని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎస్టీయూ రాష్ట్ర బాధ్యులు పర్వతరెడ్డి, సదానంద గౌడ్, సీర్ణంచ రవీందర్, శివరామకృష్ణ తదితరులున్నారు.

శాఖహారంతోనే మంచి ఆరోగ్యం

మల్యాల, ఆగస్టు 11: శాఖహారంతోనే మంచి ఆరోగ్యం సాధ్యపడుతుందని మాంసహారంతో రోగాలు తెచ్చుకోకూడదని జగిత్యాలకు చెందిన ప్రముఖ వైద్యులు బాస సత్యనారాయణ మూర్తి అన్నారు. మల్యాలలో ఆదివారం శ్రీరామకృష్ణ మహాశక్తి పిరమిడ్ ఆధ్వర్యంలో బ్లాక్ చౌరస్తా నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు శాఖహార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖహారం తీసుకోవ డం వల్లె కలిగే లభాలను వివరించారు. మాంసహారం తీసుకోకూడదని, మూగజీవాలను హింసించడం నేరమని అన్నారు. ఈ కార్యక్రమం లో మిట్టపల్లి రజిత, రాజేందర్, గంగారెడ్డి, తిరుపతి, లక్ష్మి వివిధ గ్రామాల నుంచి వచ్చిన అనేక మంది పాల్గొన్నారు

గంగపుత్ర బెస్త సంఘం అధ్యక్షుడిగా చిన్నయ్య

మెట్‌పల్లి , ఆగస్టు 11(ఇబ్రహీంపట్నం): మెట్‌పల్లి పట్టణ గంగాపుత్ర, బెస్త సంఘం నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మానుకల చిన్నయ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఆదివారం పట్ట ణంలోని సంఘ భవనంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా చిన్నయ్య, ఉపాధ్యక్షుడిగా మానకల పోచయ్య, కార్యదర్శిగా పర్రె వినోద్, సహాయ కార్య దర్శిగా కిషన్, ముఖ్య సలహాదారులుగా నర్సయ్య, సాయన్న, కార్యవర్గ సభ్యులుగా గంగాధర్, రాజ్‌కుమార్, రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నాట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడిని, కార్యవర్గ సభ్యులను మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షుడు పర్రె శంకర్ సన్మానించారు.

ఆలయం ఎదుట రేకుల షెడ్డు నిర్మాణానికి విరాళం

పెగడపల్లి, ఆగస్టు 11 : మండల కేంద్రంలోని స్వయం భూ శ్రీరాజ రాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయం మండ పం ఎదుట రూ. 7 లక్షలతో రేకుల షెడ్డు నిర్మాణానికి గాను దాత మూల వెంకట్ రెడ్డి ఆదివారం ఆలయ కమిటీకి హామీ ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఉత్సవా లు, కల్యాణాలు తదితర కార్యక్రమాలకు భక్తులకు సౌకర్యంగా ఉండేందుకు గాను షెడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు నిధులు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులతో కలసి నిర్మాణ పనులకు కాంట్రాక్టర్‌కు అప్పగించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్ర మంలో దాత మూల వెంకట్ రెడ్డితో పాటు మాజీ ప్రజాప్రతినిధులు మేరుగు శ్రీనివాస్, కరుణాకర్ రావు, స్వామి, వెంకట్ రావు, కమిటీ సభ్యులు రాంచంద్రం, బైర పోచయ్య, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ ఉన్నారు.

ప్రమాదకరంగా మూల మలుపు

సూచిక బోర్డుతో పాటు రేలింగ్ ఏర్పాటు చేయాలని గ్రామస్థుల డిమాండ్

కోరుట్ల రూరల్, ఆగస్టు 11 : తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ప్రమాద నివారణ బోర్డు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడంతో తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. చెరువుకు సమీపంలో మాడల్ స్కూల్ ఉండడంతో విద్యార్థుల వెళ్లే వాహనాలు తరచుగా ప్రమాదాలకు గురవుతుండడంతో విద్యార్థులు, వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని కల్లూర్ గ్రామం నుంచి అయిలాపూర్ గ్రామంలో గతంలో లింక్ రోడ్డును ఏర్పాటు చేశారు. లింక్ రోడ్డుకు అనుకోని అప్పుడు అధికారులు మాడల్ స్కూల్ నిర్మించారు. మాడల్ స్కూల్ సమీపంలో ఉన్న కుంటను అనుకోని రోడ్డు నిర్మాణం చేశారు. ప్రస్తుతం డబుల్ రోడ్డు పనులు చేస్తున్నారు. నూతనంగా డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తిగా కుంట ప్రాంతంలో చేయడంతో మూలమలుపు ప్రమాదకరంగా మారింది. నిర్మాణం చేస్తున్న కంట్రాక్టర్ కానీ అధికారులు కానీ అక్కడ ప్రమాద నివారణ బోర్డును ఏర్పాటు చేయకపోవండంతో పాటు కుంటకు ఆనుకుని రోడ్డుకు రేలింగ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉండగా అది మరిచి నిర్మాణం చేయడంతో తరచుగా ప్రమాదం చోటు చేసుకుంటోంది. మాడల్ స్కూల్‌కు విద్యార్థులను తరలించే బస్సు ఈ రోడ్డు గుండానే వెలుతండంతో ఏ క్షణం ఏమి జరుగుతందోన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇప్పటికైన అధికారులు కుంటకు చెరువు ప్రాతంలో రేలింగ్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ బోర్డును ఏర్పాటు చేయాలని కల్లూర్, అయిలాపూర్, మాడల్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, కోరుతున్నారు.



ప్రమాదకరంగా ఉన్న రోడ్డు మూల మలుపు

మేరు సేవా సంఘం అధ్యక్షుడిగా గంగాధర్

కొడిమ్యాల, ఆగస్టు 11 : కొడిమ్యాల పట్టణ మేరు సేవా సంఘం అధ్యక్షుడిగా ఆదివారం దీకొండ గంగాధర్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దీకొండ పెద్ద గంగాధర్, ఉపాధ్యక్షుడిగా రాపర్తి నర్సింగరావు, ప్రదాన కార్యదర్శిగా దీకొండ స్వామి, కోశాధికారిగా దీకొండ శ్రీనివాస్, సహాయ కోశాధికారిగా రాపర్తి నవీన్‌ను సభ్యులు ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం సంఘం అభివృద్ధికి పాటుపడుతామని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జగిత్యాల పట్టణ బంద్‌కు పిలుపు

జగిత్యాలరూరల్, ఆగస్టు 11 : బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ జగిత్యాల పట్టణం లోని హిందూ ఐక్యవేదిక ఆధ్వ ర్యంలో హిందువులకు మద్దతుగా మంగళవారం జగిత్యాల పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారు. కావున స్వచ్చందం గా అన్ని వ్యాపారసంస్థలు, విద్యా సంస్థలు, హోటల్స్, షాపింగ్ మాల్స్, శాంతియుతంగా బంద్‌ను పాటించాలని ప్రకటనలో కోరారు.

పాఠశాలలో మోడల్ ఎలక్షన్

జగిత్యాల అర్బన్, ఆగస్టు 11: విద్యార్థులకు ప్రాథమిక దశనుంచే వివిధ బాధ్యతల పట్ల చక్కటి అవగాహన కల్పిస్తూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే మోడల్ ఎలక్షన్‌ను కండక్ట్ చేశామని జ్యోతి హైస్కూల్ డైరెక్టర్ బియాల హరిచరణ్‌రావు అన్నారు. ప ట్టణంలోని స్థానిక జ్యోతి ఐఐటీ అకాడమీ పాఠశాలలో ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నిలకపై అవగాహన కల్పించేందుకు స్టూడెంట్ కౌన్సిల్ ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. సాధారణ ఎన్నికల మాదిరిగానే వివిధ విభాగాలకు నామి నేషన్లు నిర్వహించగా, అభ్యర్థులు విద్యార్థుల నుంచి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం ఎన్నికల ఫలితాలను ప్రకటించిన హరిచరణ్‌రావు, గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు పునాది అని, ఓటుపైనే దేశ, రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. గెలు పొందిన విద్యార్థులకు బాధ్యతలు వివరించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్‌లు శ్రీధర్‌రావు, మౌనికరావు, అజి తరావు, రజిత రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలకు వరంలా సీఎం రిలీఫ్ ఫండ్

● ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్, ఆగస్టు 11 : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరంలా ఉందని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నోముల నాగరాజు అనే యువకుడికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. ప్రభుత్వం పేదల కోసం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ సుభిక్షం కాబోతోందని గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా దోపిడీకి గురైందని అన్నారు. సర్కారు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రు. 2 లక్షల రుణ మాఫీ చేసి చూపిస్తోందని చెప్పారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కింద నిధులు కేటాయించి వసతులు కల్పిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగ రాజు, న్యావనంది శేఖర్, పూండ్ర నా రాయణరెడ్డి, వర్ధినేని లింగారావు, సత్యనారాయణ, చిన్నా రెడ్డి, పులి హరిప్రసాద్, తిరుపతిరెడ్డి ఉన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిది

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 11 : ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఆదివారం మండలంలో పర్యటించడానికి తన వాహనంలో వెళ్తున్న క్రమంలో రామారావుపల్లె శివారులో యువ రైతులు గంగాధర్, రత్నాకర్‌లు కేజ్‌వీల్స్ ట్రాక్టర్‌తో రోడ్డు దెబ్బతినకుండా మరోక ట్రాక్టర్ సహాయంతో వెళ్తున్న వారిని గమనించి వారి ఆలోచనను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రహదారి పాడవుతుందని సామాజిక బాధ్యతతో యువ రైతులు ఆలోచన అభినందనీయమని, ఇలాగే ప్రతి రైతు ఆలోచించితే ప్రభుత్వ ధనం వృథా కాదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజక వర్గంలో సుమారు 500 కోట్లతో గ్రామాల్లో రోడ్లు అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లు రోడ్లపైకి వచ్చి ధ్వసం కాకుండా చూడాలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు. ఈయన వెంటా మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి, నాయకులు ఉన్నారు.



యువ రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

ఖాళీస్థలాల్లో పెరుగుతున్న పిచ్చిమొక్కలు

వ్యాధుల బారిన పడుతున్న కాలనీవాసులు



జగిత్యాలలోని 20వ వార్డులో ఖాళీ సలంలో పెరిగిన పిచ్చిమొక్కలు

జగిత్యాలరూరల్, ఆగస్టు 11 : ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్చదనం-పచ్చదనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నా జగిత్యాల పట్టణంలోని పలు కాలనీల్లో స్వచ్చత కానరావడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. జగిత్యాల పట్టణంలోని 20 వవార్డులోని బైపాస్ రోడ్ సమీపంలో ఓ ఖాళీస్థలంలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి చిత్తడిగా మారింది. వీటి వల్ల దోమలు, క్రిమికీట కాలు వృద్ధి చెందుతున్నాయని, దుర్గంధం వెదజల్లుతోందని కాలనీ వాసులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా లాంటివ్యాధులు ప్రజలకు వ్యాప్తి చెందుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులకు కాలనీవాసులు వారం క్రితం ఫిర్యాదు చేసిన పట్టించు కోవడం లేదని ఆరోపిస్తున్నారు. గతంలో ఓపెన్ ప్లాట్లలో పేరుకు పోయిన చెత్త, చెదారంపై గతంలో జగిత్యాలలో మున్సిపల్ కమిష నర్‌గా పని చేసిన అధికారి ఖాళీ స్థలాల్లో చెత్తపెరిగితే సంబంధిత స్థలాల వద్ద బోర్డులు ఏర్పాటు చేసి ప్లాట్ల యజమానులకు సమాచారం చేర వేసి శుభ్రం చేయకపోతే చర్యలు తీసుకునేవారని కాల నీవాసులు పేర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టి ఖాళీస్థలాల్లో ఏపుగాపెరిగిన పిచ్చిమొక్కలను, చెత్తను తొలగించేవిధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పేరుకుపోయిన చెత్తను తొలగించాలి

20వవార్డుకౌన్సిలర్, అనుమల్ల కృష్ణహరి



ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, ఏపుగా పెరిగి చిత్తడిగా మారి వాటి నుండి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో ఇండ్ల మధ్య అపరిశుభ్రత చోటుచేసు కుని డెంగీ, మలేరియా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. కాలనీ వాసులు వ్యాధుల బారిన పడుతున్నారు. ఖాళీ స్థలాల్లోని చెత్తను తొలగించేవిధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి.

అధ్వానంగా దూలూరు - మన్నెగూడెం రోడ్డు

● తారు రోడ్డుపై గుంతలు పడి రాకపోకలకు ఇబ్బంది



తారు రోడ్డుపై గుంతలు పడ్డ బొమ్మెన - మన్నెగూడెం రోడ్డు

కథలాపూర్, ఆగస్టు 11 : బీమారం, కథలాపూర్, మేడిపల్లి మండలాలను కలిపే దూలూరు - మన్నెగూడెం రోడ్డు అధ్వానంగా మారింది. తారు రోడ్డుపై అడుగడుగునా గుంతలు పడడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీదినం వందలాది మంది ప్రయాణికులు ఈ రోడ్డుపై ప్రయాణం సాగిస్తుం టారు. రోడ్డుపై మోకాలి లోతు గుంతలు ఏర్పడి కనీసం ద్విచక్ర వాహనాలు కూడా నడవలేని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. నిత్యం ప్రయాణం చేసే వారికి వెన్ను పూస నొప్పులకు గురవుతున్నారు. దీర్ఘకాలంగా ఈ సమస్యలు వెంటాడే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు దూలూరు, బొమ్మెన మీదుగా మన్నెగూడెం దాకా ఇదే పరిస్థితి ఉండడం వల్ల ప్రయాణికులు నిత్యం నరక యాతన అనుభవిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు రోడ్డుకు నిధులు వెచ్చించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

పోతారంలో ఉచిత వైద్య శిబిరం

మల్యాల, ఆగస్టు 11: మండలంలోని పోతారంలో ఆదివారం జగిత్యాలకు చెందిన శ్రీపావని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు శ్రీకాంత్‌రెడ్డి 189మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ముందస్తు వైద్య పరీక్షల ద్వారా రోగాలను గుర్తించి తగిన వైద్యం పొందే అవకాశం ఉంటుందని ప్రజలు అనారోగ్యంకు గురి అయితే వెంటనే వైద్య పరీక్షలు చేసుకోవాలని ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఈ శిబిరంలో ఆసుపత్రి అడ్మిన్ ప్రభాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు సరికాదు

మల్యాల, ఆగస్టు 11: కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్‌రావు ఆరోపణలు సరికాదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. మల్యాలలో ఆదివారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లలో చేయలేని సిద్దిపేట నుంచి సిరిసిల్ల మీదుగా కరీంనగర్ రైలు మార్గంకు రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇస్తే ఏడాదిన్నర కాలంలో రైలు వచ్చేందుకు సంజయ్ కృషి చేస్తున్నారని అన్నారు. జగిత్యాల-కరీంనగర్ జాతీయ రహదారి పనుల కు భూసే కరణ, టెండర్ల పనులు సాగుతున్నాయని అవి తెలియకుండా ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు

నేడు దూలూరులో ఉచిత కంటి వైద్య శిబిరం

కథలాపూర్, ఆగస్టు 11 : ఈ నెల 12న మండలంలోని దూలూరులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పిడుగు సంజీవ్‌రెడ్డి, కోశాధికారి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులు రోగులను పరీక్షించి శస్త్ర చికిత్సలు అవసరమైతే ఆసుపత్రికి తరలిస్తారని చెప్పారు. కంటి సమస్యలు ఉన్న వారు ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మున్నూరు కాపు సంఘ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

కథలాపూర్, ఆగస్టు 11 : ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీతో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా గెలుపొందిన చెదలు సత్యనారాయణను ఆదివారం మండలంలోని గంభీర్‌పూర్ మున్నూరు కాపు సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం చెదలు సత్యనారాయణ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘ సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ అమలు చేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జవ్వాజి శ్రీనివాస్, ఆకుల నర్సయ్య, సత్యనారాయణ, సాయి కృష్ణ, చౌదరి ఉన్నారు.

నూర్ బాషా సంఘ అధ్యక్షుడిగా రబ్

మెట్‌పల్లి , ఆగస్టు 11(ఇబ్రహీంపట్నం) : నూర్ బాషా (ముస్లిం) సంఘ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన రబ్ విజయం సాధించాడు. పట్టణంలోని సంఘ భవనంలో ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఎండి రజాక్, అబ్దుల్ రబ్‌లు పోటీ చేశారు. ఎన్నికల్లో మొత్తం 41 ఓట్లు పోలవగా రబ్‌కు 22, రజాక్‌కు 19 ఓట్లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. 3 ఓట్ల అధిక్యంలో రబ్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. విజయం సాధించిన రబ్‌ను ఎండీ ఖుతుబొద్దిన్ పాషా ఆధ్వ ర్యంలో పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నయీం, ఎండీ సమియుద్దీన్, నిజాం, రాజు పాల్గొన్నారు.

నేటి నుంచి సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

కథలాపూర్, ఆగస్టు 11 : ఈ నెల 12 నుంచి 14 దాకా మండల కేంద్రంలో సీతారాముల విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 12న గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం, అంకురారోపణం, జలాధివాసం, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ, 13న అగ్ని ప్రతిష్ట, స్థాపిత మండప హోమం, మూల మంత్ర హోమం, ఫల, పుష్ప హోమం, 14న అవివాహిత దేవతాపూజ, దాతు న్యాసం, మంత్ర ప్రతిష్ట, బలి పూర్ణాహుతి, కలిష ఉద్వాసన, మహదాశీర్వచనం, రుత్విక సన్మానం, అన్నదాన వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

వైరల్ ఫీవర్లపై అప్రమత్తంగా ఉండాలి

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు, 11 : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్లు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి ఎల్లాల అంజిత్‌రెడ్డి సూచించారు. వైద్య బృందాలుగా ఏర్పాటు చేసి ఆదివారం మండలంలోని జగ్గసాగర్ గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే, వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య బృందాలు గ్రామంలోని ఇంటిం టికీ వెళ్లి 2342మందికి వైద్య పరీక్షలు చేసి జ్వరం వచ్చిన చికిత్స అందించడంతో పాటు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు లత, నిఖిల, నాగర్జున్, ఎమ్ఎల్‌హెచ్‌పీలు శ్వేత, అఖిల, అరవింద్, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘ కార్యవర్గం

కోరుట్ల రూరల్, ఆగస్టు 11 : సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘ నూతన కార్యవర్గంను ఎంపిక చేసినట్లు కార్మిక సంఘ నాయకులు ఆదివారం తెలిపారు. మండల అధ్యక్షులుగా బోలెంపల్లి రాజలింగం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడుగా నగనూరి గంగాధర్ గౌడ్‌లను సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్‌లు ప్రకటించినట్లు కార్మిక సంఘ నాయకులు తెలిపారు. నూతనం నియామకం అయిన గంగాధర్ గౌడ్, రాజలింగం గౌడ్‌లను గీతా కార్మిక సంఘ నాయకులు రాజనర్సు, నరేష్, ప్రసద్ గౌడ్, బోల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్‌లు అభినందించ సన్మానించారు.

న్యాయవాదికి సన్మానం

రాయికల్, ఆగస్టు 11: జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన రాయికల్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది అల్లె పురుషోత్తంను కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. బడుగు, బలహీన దళిత వర్గాలకు మరింత చేరువై సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వల్లకొండ మహేష్, బ్రహ్మతేజ, శ్రీనివాస్, కాశవేణి మహేష్, వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, హరీష్, రాకేష్, రాజశేఖర్, ఎండీ హాజర్ తదితరులు పాల్గొన్నారు.